







న్యూ.. జోష్



- యువత సందడే సందడి
- నూతన సంవత్సరానికి ఘన స్వాగతం
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు.. ఆలయాల్లో పూజలు

బాపట్ల, డిసెంబరు 31: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి న్యూ జోష్ నెలకొంది. యువత కేరింతలు.. సంబరాలు.. కేక్ కటింగ్‌లు.. బాణసంచా కాలుస్తూ సందడి చేసింది. పల్లె పట్టణం అన్న తేడా లేకుండా జిల్లా అంతటా నూతన సంవత్సర సందడి నెలకుంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరానికి జిల్లావాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువకులు నయా జోష్‌తో సందడి చేశారు. మహిళలు రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల పట్టణాల్లో యువకుల కోలాహలం నెలకుంది. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చర్చిలు, వ్యాపార, విద్యా సంస్థలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొనుగోలుదారులతో స్వీట్స్ షాపులు, బేకరీలు కిటకిట లాడాయి. కేక్‌ల కొనుగోలుకు బంపర్ ఆఫర్లు ఇచ్చారు. రెస్టారెంట్లలో కూడా ఆఫర్లు ఇచ్చారు. యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రోడ్లపై సందడి చేశారు. పోలీసులు శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకుని ఆంక్షలు విధించినా యువత సందడి ఏ మాత్రం తగ్గలేదు. పోలీసులు పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు.



ఓ బేకరీలో కొనుగోలు దారుల సందడి



అదరం..బెదరం..

అంగన్‌వాడీల ఆందోళనలు ఉధృతం ● తగ్గేదేలే అంటున్న మున్సిపల్ కార్మికులు ● 12వ రోజుకు సమగ్ర శిక్షా అభియాన్ సమ్మె



రేపల్లె: కోలాటం ఆడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నరసరావుపేట, డిసెంబరు 31: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్షా అభియాన్ ఆం దోళనలు ఉధృతంగా సాగుతున్నాయి. అంగన్‌వాడీల సమ్మె ఆదివారం 20వ రోజు కొనసాగింది. నరసరావుపేటలో ఒకవైపు అంగన్‌వాడీలు, మరో వైపు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లింది. సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె 12వ చేరింది. మున్సిపల్ కార్మికులు సమ్మెను ఉధృతం చేశారు. ప్రైవేట్ వర్కర్లతో పారి శుధ్య పనులు చేపట్టేం దుకు పురపాలకులు చేపట్టిన చర్యలను కార్మి కులు ఎక్కడికక్కడ అ డ్డుకుంటున్నారు. నరస రావుపేటలో పోలీసులు బందోబస్తుతో పారిశుధ్య పనులను అడ్డుకున్నారు. కార్మికులు వాటర్ ట్యాం క్ ఎక్కి నిరసన తెలి పారు. అధికారుల చర్యల ను నిరసిస్తూ వాటర్ ట్యాంక్ ఎక్కడంతో కమిషనర్ రామ్మోహనరావు కార్మికులతో చర్చలు జరిపారు. వారి డిమాండ్లను కమిషనర్ ఆమో దించడంతో వాటర్ ట్యాంక్‌పై నుంచి కార్మికు లు కిందకు దిగి ము న్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.









వైసీపీని.. వీడుతున్నారు

- వేమూరులో అసమ్మతి జ్వాలలు
- ద్వితీయ శ్రేణి నేతల రాజీనామాల బాట
- తెరపైకి వస్తున్న మంత్రి నాగార్జున బాధితులు
- మేరుగ ఇబ్బంది పెట్టారని రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాజీనామా
- మూడు గ్రామాలకు చెందిన నాయకులూ మురళీకృష్ణ బాటలో

బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సమీపిస్తున్నాయి.. ఈ తరుణంలో నేతలు గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలి.. కాని అధికార వైసీపీలో అసమ్మతి జ్వాలలు రగులుతున్నాయి. ప్రధానంగా వేమూరు నియోజకవర్గంలో తాజాగా పలువురు రాజీనామాల బాట పట్టడంతో వైసీపీలో కలకలం రేగింది. ఇప్పటికే ప్రజల నుంచి ఎదురవుతున్న వ్యతిరేకతను తప్పించుకోవడానికి వేమూరు ఎమ్మెల్యే, మంత్రి మేరుగ నాగార్జున ప్రకాశం జిల్లా కొండపికి మారిన సంగతి తెలిసిందే. అయినా మంత్రిపైన అసమ్మతి జ్వాలలు రగులుతూనే ఉన్నాయి. నాలుగున్నరేళ్లలో ఆయన పెట్టిన ఇబ్బందులకు బాధితులుగా మిగలామంటూ అధికార పార్టీకి చెందిన వారే ఒక్కొక్కరిగా తెరమీదకు వస్తున్నారు. వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేమూరికి చెందిన మురళీకృష్ణ ఆదివారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతో పాటు నియోజకవర్గం పరిధిలోని బలిజేపల్లి, వరాహపురం, అబ్బనగూడవల్లి గ్రామాలకు చెందిన నాయకులు కూడా పార్టీని వీడటం చర్చకు దారితీసింది. ఈ సందర్భంగా మంత్రి లక్ష్యంగా మురళీకృష్ణ పలు విమర్శలను ఎక్కుపెట్టారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఇబ్బంది పెడుతూ, పనిచేయని వ్యక్తులను పార్టీలోనికి ఆహ్వానించి అందలం ఎక్కించారని మంత్రిపై మండిపడ్డారు. పదేళ్లుగా వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డానని, కానీ తనకు అవమానాలు మాత్రమే మిగిలాయని వాపోయారు. అభివృద్ధి లేని చోట తాము ఉండకూడదన్న నిర్ణయానికి వచ్చి రాజీనామాలు చేస్తున్నామని మురళీకృష్ణ ప్రకటించారు. మంత్రి వ్యవహారశైలితో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, భరించలేకే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీని వీడిన వారిలో మురళీకృష్ణతో పాటు నాయకులు కస్తూరి బాబురావు, పంచాయతీ వార్డు సభ్యులు వల్లభాపురం లీలాకృష్ణ, లావు బోసు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, చిలక రాజేశ్‌రాంబాబు తదితరులు ఉన్నారు.

మంత్రి తీరుపై ఆగ్రహం..

మంత్రి చేసిన తప్పిదాలు సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధించిన ఉదంతాలు కోకొల్లలుగా ఉండటంతో ఒక్కొక్కరుగా బయటకు వచ్చి ఆగ్రహాన్ని వెళ్లగక్కుతున్నారు. దీనికి తోడు కొత్త ఇన్‌ఛార్జిగా నియమితుడైన వరికూటి అశోక్‌బాబుకు సైతం శ్రేణుల నుంచి మద్దతు లభించడం లేదు. రాబోయే రోజుల్లో ఈ రాజీనామాల పర్వం ఊపందుకుని అసమ్మతి జ్వాలలు మరింతగా ఎగిసిపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

దేవినేని ఫ్లెక్సీల కలకలం

భట్టిప్రోలు మండలం వరికూటివారిపాలెంలో ఆదివారం దేవినేని మల్లికార్జునరావు ఫొటోతో వెలిసిన ఫ్లెక్సీలు కలకలం సృష్టించాయి. రేపల్లె మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బుడా(బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న వైసీపీ నేత దేవినేని మల్లికార్జునరావు ఫొటోలతో వేసిన టీడీపీ ఫ్లెక్సీలు సంచలనమైంది. మాజీ ఎమ్మెల్యే దేవినేనికి వేమూరి నియోజకవర్గంలో గణనీయంగా ఓట్లు ప్రభావితం చేయగల నేతగా పేరుంది. 2019 ఎన్నికల్లో మంత్రి మేరుగ గెలవడానికి ప్రధాన కారణం కూడా ఆయనేనన్న చర్చ ఉంది. ప్రస్తుతం టీడీపీ ఫ్లెక్సీల్లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఫొటోల సరసన దేవినేని ఫొటో ఉండటం, రాబోయే రోజుల్లో రాజకీయంగా ఆయన అడుగులు కూడా టీడీపీ వైపేనన్న చర్చ నడుస్తోంది. మాజీ ఎమ్మెల్యే దేవినేనికి ఎంపీ మోపిదేవికి మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి.

మూడు రోజుల పాటు ధర్మవరం ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నిత్యం గుంటూరు మీదగా రాకపోకలు సాగించే మచిలీపట్నం-ధర్మవరం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలుని మూడు రోజులపాటు దారి మళ్లిస్తున్నట్లు గుంటూరు డీఆర్‌ఎం ఎం రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెం.17215 మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌ని జగ్గంబొట్ల కృష్ణాపురం-గిద్దలూరు మధ్యన ఎన్‌ఐ వర్కులు కారణంగా జనవరి 2 నుంచి 4వ తేదీ వరకు గుంటూరు మీదగా కాకుండా తెనాలి-రేణిగుంట, పాకాల, మదనపల్లె మీదగా నడపడం జరుగుతుందన్నారు. అలానే నెం.17215 ధర్మవరం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ని జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు మదనపల్లె-పాకాల-రేణిగుంట-తెనాలి-విజయవాడ మీదగా మళ్లిస్తామన్నారు. ఈ మార్పులను ప్రయాణీకులు గమనించి రైల్వేకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు మీదగా శ్రీకాకుళం రోడ్, వికారాబాద్‌కు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ సెలవుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా శ్రీకాకుళం రోడ్డు, వికారాబాద్‌లకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తూర్పు కోస్తా రైల్వే వర్గాలు తెలిపాయి. నెంబరు. 08547 శ్రీకాకుళం రోడ్డు - వికారాబాద్ రైలు జనవరి 12, 19, 26(శుక్రవారం) తేదీల్లో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.30కి గుంటూరు, 2.43కి సత్తెనపల్లి, శనివారం ఉదయం 6.40కి సికింద్రాబాద్, 9 గంటలకు వికారాబాద్ చేరుకొంటుంది. నెం.08548 వికారబాద్-శ్రీకాకుళం రోడ్డు రైలు జనవరి 13, 20, 27(శనివారం) తేదీల్లో రాత్రి 8.25 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ మీదగా అర్ధరాత్రి దాటాక 1.49కి సత్తెనపల్లి, 3.15కి గుంటూరు, ఆదివారం మధ్యాహ్నం 12.15కి శ్రీకాకుళం రోడ్డుకు చేరుకొంటుంది. ఈ రైళ్లు ఏసీ టూటైర్, త్రీటైర్, స్లీపర్, జనరల్ భోగీలతో ప్రయాణిస్తాయని రైల్వేవర్గాలు పేర్కొన్నాయి.

నూతన సంవత్సరంలో వెలుగులు రావాలి

- మూడు ముక్కల చీకటిని తరిమి కొడతాం
- 1475వ రోజుకు చేరిన రైతుల ఆందోళన



బిల్డ్ అమరావతి అంటూ మందడం శిబిరంలో నినాదాలు రైతులు

తుళ్లూరు, డిసెంబర్ 31: నూతన సంవత్సరంలో రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతులకు వెలుగు రావాలని, సీఎం జగన్‌రెడ్డి ఆడుతున్న మూడు ముక్కల చీకటిని తరిమి కొడతామని 33వేల ఎకరాలిచ్చిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 1475వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుండి వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోనైనా కష్టాలు తొలగాలని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదలాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మూడు రాజధానులని సీఎం జగన్‌రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. దానివలన రాష్ట్రానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రజాదరణ లేని పాలకులు ఉన్నా లేకున్నా ఒకటేనన్నారు. వైసీపీని గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఐదు కోట్ల మంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

సైకిల్‌ను ఢీకొట్టి ద్విచక్ర వాహనదారుడి మృతి

వినుకొండటౌన్, డిసెంబరు 31: ఎదురుగా వస్తున్న సైకిల్‌ను బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని విఠంరాజుపల్లి గ్రామ సమీపంలో కోల్డ్‌స్టోరేజీ వద్ద ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే.. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం రామక్కపల్లి గ్రామానికి చెందిన పగిడిపోగు బెన్నయ్య(40) శావల్యాపురం రైల్వేగ్యాంగ్‌లో పనిచేస్తూ నరసరావుపేటలో నివాసం ఉంటున్నాడు. బైక్‌పై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న సైకిల్‌ను బలంగా ఢీకొనడంతో బెన్నయ్య కిందపడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదంలో గాయపడిన శావల్యాపురం మండలం కనమర్లపూడి గ్రామానికి చెందిన సాతులూరి నాగేశ్వరరావును 108 వాహనం ద్వారా వినుకొండ తరలించి ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు తరలించారు. బెన్నయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న రైల్వే సిబ్బంది, కుటుంబసభ్యులు వైద్యశాలకు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మీప్రసాద్ తెలిపారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి



కొండను సందర్శించి వస్తున్న పర్యాటకులు

విజయపురిసౌత్, డిసెంబరు 31: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ విజయపురిసౌత్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినం, నూతన సంవత్సరం వస్తుండడంతో తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా పర్యాటకులు వచ్చారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి లాంచీల్లో నాగార్జున కొండకు చేరుకున్నారు. మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్థూపం, అశ్వమేథ యజ్ఞశాల, బోధివృక్షాన్ని సందర్శించారు. అనంతరం అనుపు, ఎత్తిపోతల జలపాతం అందాలను వీక్షించారు.



తాగండి.. తూగండి..

- అమ్మకాల పెంచేలా మద్యం పాలసీ
- ధరలు తగ్గింపు.. అందుబాటులో షాపుల ఏర్పాటు
- రెండు నెలల్లో రెండు సార్లు ధరలు తగ్గించిన ప్రభుత్వం
- నిషేధంపై మడమ తిప్పి మందుబాబులకు ప్రోత్సాహం
- నూతన సంవత్సరాది రెండు రోజులు రాత్రి 12 వరకూ మద్యం షాపులు

తాగండి.. తూగండి.. ఖజానాను గలగలలాడించండి.. ధరలు ఎక్కువగా ఉన్నాయా అయితే తగ్గిస్తాం.. మద్యం ఎక్కడ కావాలంటే అక్కడ అందుబాటులోకి తెచ్చాం.. వైన్స్, లిక్కర్ మార్ట్‌లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేశాం.. తాగడం మాత్రం మానొద్దు. నూతన సంవత్సరం సందర్భంగా దుకాణాల వేళలు కూడా పెంచాం.. బాగా తాగండి.. మద్య నిషేధం చేస్తానని మహిళల ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక వైసీపీ అధినేత జగన్ ఆ హామీని తుంగలో తొక్కారు. మద్య నిషేధం మాటను పక్కనబెట్టి మద్యం తాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉంది. అధికారం చేపట్టిన తొలి రెండేళ్లలో మద్య నిషేధం పేరుతో నానా హడావుడి చేసిన ప్రభుత్వం ఆ తర్వాత మద్యం తాగించడమే ధ్యేయమన్నట్లుగా మద్యం పాలసీ ప్రవేశపెట్టింది. మద్యం అమ్మకాలు పెంచడానికి పడరాని పాట్లు పడుతోంది.

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మద్య నిషేధంపై మాట తప్పి, మడమ తిప్పిన విషయాన్ని పక్కనపెట్టి మందుబాబులను ప్రోత్సహిస్తోంది. మందుకు దూరమైన వారిని కూడా తిరిగి రాబట్టాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు దుకాణాలు పెంచుతూ, ధరలు తగ్గిస్తూ మందుబాబులకు ఎరవేస్తోంది. గడిచిన రెండు నెలల్లోనే రెండుసార్లు మద్యం ధరలు తగ్గించి నిషేధ లక్ష్యానికి తూట్లు పొడుస్తోంది. వైసీపీ అధికారంలోకి రావడంతోనే పేదల కష్టార్జితాన్ని కొల్లగొట్టే పనిలోపడింది. ధరలు పెంచితే మద్యం తాగడం మానేస్తారని వంక పెట్టి మందు ధరలు పెంచి కష్టజీవుల ఆదాయాలను లూటీ చేస్తోంది. రోజంతా కష్టపడి సంపాదించిన కష్టార్జితం ఇల్లాలి చేతికి వెళ్లకుండానే మద్యం షాపుల్లో జమ చేసేసుకుంది. నాలుగున్నరేళ్లుగా నిషేధంపై మాయమాటలు చెబుతున్న ప్రభుత్వం మద్యం అమ్మకాలు తగ్గినప్పుడల్లా ధరలు తగ్గించి మందుబాబులను తెగ తాగించడమే పనిగా పెట్టుకుంది. గడిచిన నాలుగున్నరేళ్లలో రెండు సార్లు మద్యం షాపులు తగ్గించి నిషేధంపై హడావుడి చేసిన ప్రభుత్వం, వాక్-ఇన్, టూరిజం స్టోర్లు, మాల్స్ పేరిట ఇప్పటికి మూడుసార్లు షాపులు పెంచి, రెండు సార్లు బార్లకు అనుమతులు ఇచ్చి, మూడుసార్లు మద్యం ధరలు తగ్గించి మందుబాబులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం తాజాగా మరోమారు మద్యం ధరలు తగ్గించి నిషేధానికి మరోమారు తూట్లు పొడించింది. అమ్మకాలే లక్ష్యంగా ప్రభుత్వం మద్యం ధరలు తగ్గిస్తూ వస్తోంది. అమ్మకాలు తగ్గినప్పుడల్లా ధరలు తగ్గించి మందుబాబులు మద్యానికి దూరమవ్వకుండా జాగ్రత్త పడుతోంది. మద్యం ధరలు భారీగా పెంచిన తొలినాళ్లలో అమ్మకాలు భారీగా తగ్గాయి. దీంతో ప్రభుత్వం నిషేధ హామీకి తూట్లు పొడిచి 2020 అక్టోబరులో మద్యం ధరలను 25 శాతం తగ్గించింది. 2021 డిసెంబరులో ధరలను మరోమారు క్రమబద్ధీకరించి టాక్సులు తగ్గించింది. తిరిగి మద్యాన్ని ఏరులై పారించింది. కష్టజీవుల ఆదాయాన్ని అడ్డూ అదుపు లేకుండా కొల్లగొట్టింది. కార్తీకమాసం ప్రభావం, పండుగల నేపథ్యంలో భక్తుల మాలధారణల నేపథ్యంలో మద్యం అమ్మకాలు కొంతమేర తగ్గాయి. ఆ మాత్రం అమ్మకాలు తగ్గడం కూడా ఇష్టపడని ప్రభుత్వం ఈ నవంబరు 18న ధరలు తగ్గించింది. ధరల క్రమబద్ధీకరణ పేరుతో నాశిరకం బ్రాండ్ల ధరలు తగ్గించి, బ్రాండెడ్ మద్యం ధరలను మాత్రం భారీగా పెంచారు. నాశిరకం మద్యం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుండడంతో అమ్మకాలు ఆశించిన స్థాయిలో పెరగలేదు. దీంతో ప్రభుత్వం 40 రోజుల వ్యవధిలోనే మరోమారు మద్యం ధరలు తగ్గించింది. ధరల సవరణ పేరుతో 15 రకాలు స్కాచ్, విస్కీల ధరలను మదింపు చేసిన ప్రభుత్వం ఒకటి రెండు బ్రాండ్లకు ధరలను పెంచి, మిగిలిన అన్ని బ్రాండ్లకు ధరలు భారీగా పెంచింది. దీంతో మద్య నిషేధంపై తనకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని తేల్చి చెప్పింది. మద్య నిషేధం చేసే ఓట్లడుగుతానని గత ఎన్నికల ప్రచారంలో మైకుల్లో హోరెత్తించిన ముఖ్యమంత్రి ప్రజలు ఆ మాట మర్చిపోయారన్న ప్రగాఢ విశ్వాసంతో నిషేధం చేయకుండానే ఓట్లడిగేందుకు ప్రజల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

రాత్రి 12 వరకూ మద్యం షాపులు

ప్రజలను తాగించడమే లక్ష్యంగా పెట్టు కున్న ప్రభుత్వం కొత్త సంవత్సర వేడు కలను స ద్వినియోగం చేసు కునే పనిలో పడింది. మద్య నిషే ధం సంగతేమోగాని కొత్త సంవత్సరం వేడుకల్లో మద్యా న్ని పారించేందుకు అన్ని విధాలా ఏర్పాట్లుచేసింది. డి సెంబరు 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి 12 గంటల వరకూ చర్యలు తీసుకుంది. ఆ మేరకు షాపులు తెరి చి ఉంచేందుకు మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారు లు ఆదేశాలు జారీచేశారు. మద్యం, బీరు కొర త రాకుండా ముందు గానే షాపులను సరుకుతో నింపేశారు.

మద్యం ధరల వివరాలు

బ్రాండు పేరు	పాత ధర	కొత్త ధర
కెటెల్ వన్ ఓడ్కా	3,190	2,730
జే అండ్ బీ రేర్	3,130	2,650
జానీవాకర్స్ రెడ్‌లేబుల్	2,760	2,440
బీఫ్‌ఈటర్ లండన్ జిన్	2,450	2,080
అబ్సొల్యూట్ ఓడ్కా	2,510	2,180
అబ్సొల్యూట్ సిట్రోన్	2,590	2,240
జామ్సన్ ఐరిష్ విస్కీ	2,840	2,530
చివాస్ రీగల్ స్కాచ్	4,840	4,780
జానీవాకర్ బ్లాక్‌లేబుల్	4,490	4,950

రాత్రి 12 వరకూ మద్యం షాపులు

ప్రజలను తాగించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కొత్త సంవత్సర వేడుకలను సద్వినియోగం చేసుకునే పనిలో పడింది. మద్య నిషేధం సంగతేమోగాని కొత్త సంవత్సరం వేడుకల్లో మద్యాన్ని పారించేందుకు అన్నివిధాలా ఏర్పాట్లుచేసింది. డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి 12గంటల వరకూ చర్యలు తీసుకుంది. ఆ మేరకు షాపులు తెరిచిఉంచేందుకు మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీచేశారు. మద్యం, బీరు కొరత రాకుండా ముందుగానే షాపులను సరుకుతో నింపేశారు.

లోకేశ్ సహకారంతో చేనేత కార్మికులకు రాట్నాలు

- ఆరో విడతలో వంద మందికి పంపిణీ
- స్థానిక నేతలతో రాట్నాలు పంపిణీ చేయించిన లోకేశ్



చేనేత కార్మికులకు రాట్నాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

మంగళగిరి సిటీ, డిసెంబరు 31: చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు చేనేతకు చేయూత పేరిట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ చేయూతనందిస్తున్నారు. ఇప్పటికే అయిదు విడతల్లో వందలాది మంది నేత కార్మికులకు వృత్తి పరమైన పరికరాలు అందజేశారు. ఆరో విడతలో పట్టణంలోని 10, 11, 21, 22, 27 వార్డుల కు చెందిన వందమంది చేనేత మహిళలకు ఆదివారం నూలు వడికే యంత్రాలను అందజే శారు. రత్నాలచెరువులోని భావనారుషి స్వామి గుడి వద్ద టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామ ర్ల రాజు ఆధ్వర్యంలో చేనేత మహిళలకు ఈ రాట్నాలను పంపిణీ చేయించారు. ఈ సంద ర్భంగా టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన పొత్తుతో మంగళగిరిలో లోకేశ్ అత్యధిక మెజార్టీతో గెలవ బోతున్నారని చెప్పారు. అధికారంలో లేకపోయినా అన్ని వర్గాల సంక్షేమం కోసం లోకేశ్ తన సొంత ఖర్చులతో 27 సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారని తెలిపారు. జగన్ అసమర్థత కారణంగా రాష్ట్రంలో 60మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారన్నా రు. చంద్రబాబు హయాంలో నూలు, రంగు, రసాయనాలపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, పొదుపు నిధి, రంగుల కోసం రూ.25కోట్లు, మూలధనం కింద రూ.30కోట్లు, మరమగ్గాలకు 50శాతం రాయితీ కోసం రూ.80కోట్లు ఖర్చుచేశారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం కేవలం పదిశాతం మందికే నేతన్ననేస్తం అందిస్తూ గొప్పగా ప్రచారం చేసుకుంటోందన్నారు. రాబోయే ఎన్నికల్లో చేనేతలంతా ఐక్యంగాటీడీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, ఉపాధ్యక్షుడు కాండ్రు శ్రీనివాసరావు, నేతలు జంజనం వెంకట సుబ్బారావు, మునగపాటి వెంకటేశ్వరరావు, కారంపూడి అంకమ్మరావు, తిరువీధుల బాపనయ్య, పడవల మహేష్, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, విన్నకోట శ్రీనివాసరావు, పందేటి తిరుపతయ్య, వాకా మాధవరావు, వి.పెదలక్ష్మయ్య, షేక్ సుభానీ, గోసాల రాఘవ, బాలాజీగుప్తా, చిలకా వెంకటేశ్వరరావు, కొత్తపేట హుస్సేన్, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి పంపాలి

సత్తెనపల్లి, డిసెంబరు 31: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఇంటికి పంపకపోతే రాష్ట్రానికి అధోగతేనని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం పేర్కొన్నారు. వైసీపీ మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్ అని చెప్పుకొనే జగన్, హామీలను అమలుచేయకుండా ప్రజలను మభ్య పెట్టి మోసం చేశారన్నారు. ఎన్నికల సమయంలో 730 హామీలు ఇచ్చి నవరత్నాల పేరుతో ప్రజలను నట్టేట ముంచారన్నారు. అలవికాని హామీలను ఇచ్చి నూరుశాతం హామీలను నెరవేర్చారని చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు. అసత్యాలు పలకటంలో జగన్ ఆరితేరారన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని 2022కు పూర్తి చేస్తానని చెప్పి రివర్స్ టెండర్లు పిలిచి తీరని అన్యాయం చేశారన్నారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ మోహన్‌రెడ్డి ఢిల్లీ పాలకులకు వంగి వంగి దండం పెడుతూ ఆంధ్రుల బంగారు భవిష్యత్‌ను నాశనం చేశారని మండిపడ్డారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని నిరుద్యోగులను నిండా ముంచారన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాలపై అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. నిరుద్యోగులను అన్ని విధాలుగా మోసం చేశారన్నారు. వైసీపీ అరాచక పాలన, దుందుడుకు చర్యలను చూసి నాలుగున్నర సంవత్సరాల్లో ఒక కొత్త పరిశ్రమ కూడా రాలేదన్నారు. పైగా ఉన్నవి కూడా పక్క రాష్ట్రాలకు వెళ్లి పోయాయన్నారు. వైసీపీ పాలకులు గంజాయి, మాదక ద్రవ్యాల మాఫియాను ప్రోత్సహిస్తూ వేలాది మంది యువకుల జీవితాలను కాల రాస్తున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా?, ఈ ప్రభుత్వానికి ఎప్పుడు బుద్ధి చెబుదామా? అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు, మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 2024లో టీడీపీ విజయం ఖాయమనే ధీమా వ్యక్తం చేశారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని వేధిస్తున్నాడని అల్లుడి హత్య

హత్య కేసులో నిందితుల అరెస్టు

తెనాలి రూరల్, డిసెంబరు 31: ప్రేమించి పెళ్లి చేసుకున్న కుమార్తెతో వెట్టిచాకిరి చేయిస్తున్న అల్లుడ్ని హత్య చేసిన బంధువుల్ని పోలీసులు అరెస్టు చేశారు. తెనాలి మండలం కొవెవరంలో ఈ నెల 25న జరిగిన హత్య కేసులో నిందితులను ఆదివారం రూరల్ సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హాజరుపరిచి కేసు వివరాలను డీఎస్పీ జనార్థనరావు తెలిపారు. పెయింటింగ్ పని చేసే తెనాలి మండలం కొవెవరానికి చెందిన గేర వాసు నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన వెన్నెలను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఇటీవల వాసు తల్లికి పక్షవాతం వచ్చింది. ఈ క్రమంలో వెన్నెలను చూసేందుకు వచ్చిన తండ్రి అబ్రహం చాకిరి చేస్తున్న కూతురును చూసి అల్లుడ్ని ప్రశ్నించాడు. వాసు మామపై కోపగించుకుని తిడుతూ ఆయన్ను ఇంటి నుంచి గెంటేశాడు. అయన అదే గ్రామంలో ఉంటున్న బంధువు మేరి ఇంటి వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపాడు. దీంతో మేరి భర్త, వారి బంధువులు వాసు ఇంటికి వెళ్లగా వారి మధ్య ఘర్షణ జరిగింది. కత్తి, స్క్రూడ్రైవర్‌తో వాసును పొడవడంతో గాయపడిన వాసును ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అబ్రహం బంధువుల దాడిలో వాసుకు మామ వరసయ్యే తిరుపతిరావు గాయపడగా వాసు సోదరుడు గోపి పారిపోయాడు. తిరుపతిరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారించిన రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు నిందితులైన తోకల అరవింద్‌నాగరాజు, మాతంగి ప్రకాష్‌తేజ, గోళ్ల జయంత్, కంచర్ల ప్రవీణ్, కోట రవికుమార్, తోకల మేరి, తోకల ప్రసాదరావు, కొండ్రు జీవన్, కొండ్రు యేసోబులను అరెస్టు చేశారు.

పాము కాటుకు గురై బాలుడి మృతి



దుర్గాప్రసాద్ (ఫైల్)

మంగళగిరి, డిసెంబరు 31: స్థానిక గండాలయపేటకు చెందిన పేరం దుర్గాప్రసాద్(14) అనే బాలుడు పాముకాటుకు గురై ఆదివారం మృతి చెందాడు. స్థానికులు వివరాల ప్రకారం.. సీకే హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న దుర్గాప్రసాద్ తండ్రి అర్జున్‌తోపాటు ఇటీవల భవానీ మాలదీక్షను స్వీకరించాడు. అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేసే అర్జున్ ఓ గదిలో అమ్మవారి పీఠం పెట్టుకుని పూజలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అర్జున్, దుర్గాప్రసాద్‌లు శనివారం రాత్రి అమ్మవారి పీఠం ఉన్న గదిలో నిద్రించారు. ఆదివారం తెల్లవారుజామున దుర్గాప్రసాద్ కాలుపై పాము కాటు వేసింది. దీంతో బాలుడ్ని ప్రైవేటు ఆస్పత్రికి ఆ తర్వాత గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బాలుడు ఆదివారం మృతిచెందాడు.

జగన్ భిక్షతో సత్తెనపల్లిలో

మంత్రి అంబటి రాంబాబు పోటీ

సత్తెనపల్లి, డిసెంబరు 31: రేపల్లె నియోజకవర్గంలో పోటీ చేసే దమ్ము లేక వైఎస్ జగన్ భిక్షతో సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు పోటీ చేశారని ముప్పాళ్ళ మాజీ జెడ్పీటీసీ, వైసీపీ మాజీ మండల కన్వీనర్ ఇందూరి నరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1989లో ఎమ్మెల్యే అయిన అంబటి రాంబాబు 2019 వరకు ఎమ్మెల్యే కాలేక పోయారన్నారు. అదృష్టం కొద్ది గెలిచి మంత్రి అయిన అంబటి నియోజక వర్గంలో నోటి దూలతో, వెటకారపు మాటలతో, తలతిక్క చేష్టలతో వైసీపీ కార్యకర్తల తిరస్కరణకు గురయ్యారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అంబటిని తిరస్కరిస్తున్నారన్నారు. కొంతమంది భజన బృందాన్ని వెంట వేసుకొని తిరగటం వల్లే అంబటికి ఈ గతి పట్టిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ, మునిసిపల్ చైర్మన్, కో-ఆప్షన్ పదవులు, మండల కన్వీనర్ పదవులను కూడా అంబటి అమ్ముకున్నారన్నారు. అంబటికి సీటు ఇచ్చినా ఓడిపోవటం ఖాయమని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

5 వరకు కోర్టు విధుల బహిష్కరణ

గుంటూరు, డిసెంబరు 31: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ల్యాండ్‌టైటలింగ్ యాక్ట్ రద్దు డిమాండ్‌తో ఈనెల 5 వరకు న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించనున్నట్లు బార్ ఫెడరేషన్ చైర్మన్ కేవీకే సురేష్ తెలిపారు. విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాంబాబు పేరుతో న్యాయవాదుల సమ్మె విరమణ అని ఆదివారం ప్రభుత్వపెద్దల సొంతపత్రికలో ప్రచురితమైన కథనంలో వాస్తవం లేదన్నారు. ఇది న్యాయవాదులను తప్పుదోవ పట్టించడానికి చేసిన చర్యగా పేర్కొన్నారు. చట్టాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బార్‌కౌన్సిల్, వివిధ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్‌లో వచ్చే ఉత్తర్వుల మేరకు తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.80
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	214.00
చికెన్ స్కిన్ లెస్	224.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

చంద్రబాబుతోనే మంచి భవిష్యత్తు సాధ్యం

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన



మహిళలకు చీరలు, పంచులు, కరపత్రాలు పంపిణీ చేస్తున్న నరేంద్రవర్మ

బాపట్ల, డిసెంబరు 31: తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని ముత్తాయపాలెం గ్రామపంచాయతీలో చింతావారిపాలెం గ్రామంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం, నీమాటే - నాబాట, భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాలను పార్టీశ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు. మహిళలకు చీరలు, పంచులు, కరపత్రాలతోపాటు నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేస్తూ ప్రచారం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండ ర్లు ఉచితం, ప్రతి నెల 1500 రూపాయల ఆర్థికసాయం, తల్లికి వందనం కార్యక్రమంతో చదువుకునే పిల్లలందరికి లబ్ధి చేకూర్చటం జరుగుతుందన్నారు. చింతావారిపాలెంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగటానికి తెలుగుదేశం అధికారంలోకి రావాలన్నారు. తాను సంపాదించుకున్న తర్వాతే రాజకీయాలల్లోకి వచ్చానని అవినీతి అనేది తన జీవితంలో లేదని స్వచ్ఛమైనపాలన అందిస్తానని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థిగా తాను పోటీచేస్తున్నానని ప్రతిఒక్కరు ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, రాష్ట్ర ఎస్సీసెల్ నాయకులు బడుగు నాగేశ్వరరావు, మునేశ్వరరావు, జాన్‌వెస్లీ, మాజీ ఎంపీపీ దాసరి యోహాను తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి గన్‌మెన్‌లను తొలగించటం రాజకీయ కక్ష : కొల్లా

బాపట్లటౌన్, డిసెంబరు 31: టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి గన్‌మెన్‌లను తొలగించటం వైసీపీ కక్ష సాధింపు చర్య అని సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిటెక్ రవిని ప్రభుత్వం హత్య చేసేందుకు కుట్ర జరుగుతుందని 15 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న గన్‌మెన్‌లను సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో గన్‌మెన్‌లను తొలగించటం రాజకీయ కుట్రే అన్నారు. పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికి ముఖ్యమంత్రి జగన్‌పై సాధారణ ఎన్నికల్లో పోటీచేయాలనుకున్న బీటెక్ రవిని వైసీపీ ప్రభుత్వం హత్య చేసేందుకు సిద్ధమైందన్నారు. ఈ విషయంపై వైసీపీ ప్రభుత్వం స్పందించి బీటెక్ రవికి సంపూర్ణ రక్షణ కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు : రూరల్ ఎస్‌ఐ

బాపట్లరూరల్, డిసెంబరు 31: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా బాపట్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోని ప్రజలు, యువకులు అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బాపట్లరూరల్ ఎస్‌ఐ వెంకట కొండారెడ్డి అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో యువకులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు.

భగత్‌సింగ్ ఆశయాల కోసం పోరాడుతాం

● ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్య

బాపట్లటౌన్, డిసెంబరు 31: భగత్‌సింగ్ ఆశయాల కోసం ఎస్‌ఎఫ్‌ఐ అలుపెరగని పోరాటం చేస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్య అన్నారు. ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ 54వ అవిర్భావ దినోత్సవం పలు కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 53 సంవత్సరాలుగా ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థుల సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహిచిందన్నారు. విద్యార్థుల ఆలోచనలు, ఆశయాల కోసం ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం పనిచేస్తుందన్నారు. భారతదేశంలో ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాల ద్వారా మరింత బలపడాల్సిన అవసరం ఉందని విద్యార్థులంతా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నూతన జాతీయ విద్యావిధానం ఎస్‌ఎఫ్‌ఐ పూర్తిగా ఉప యోగిస్తుందని విద్యావ్యవస్థలో మతతత్వాన్ని పెంచి పోషించేందుకు నూతన జాతీయ విద్యావిధానం ఉందని విమర్శించారు. జిల్లాలో విద్యార్థుల సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఎస్‌ఎఫ్‌ఐ ఉందని బాపట్ల కేంద్రంగా ప్రభు త్వ పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు భానుతేజ, సాధిక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎస్‌ఐ శుభాకాంక్షలు

కర్లపాలెం, డిసెంబరు 31: మండల ప్రజలందరు రాబోయే 2024 నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కర్లపాలెం ఎస్‌ఐ శివయ్య అకాంక్షిస్తూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసువారికి సహకరించాలని వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ కోసం సమర్థవంతమైన
పరిపాలన దక్షత కలిగిన రాజనీతిజ్ఞుడు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కావాలి..
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2024
HAPPY NEW YEAR
ఆత్మీయత,
సామరస్యం పంచే శుభాకాంక్ష....
ప్రతి ఒక్కరి జీవితాలలో
వెలుగులు నింపాలని ఆకాంక్ష...
కొత్త ఆశలు, అవకాశాలు,
సరికొత్త ఆనందాలతో
మీ జీవితాలలో వెలుగులు
నింపాలని కోరుకుంటూ....
తెలుగుదేశం - జనసేన
కుటుంబ సభ్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
తెలియజేస్తూ....
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
మాజీ ముఖ్యమంత్రివర్యులు, టిడిపి జాతీయ అధ్యక్షులు
శ్రీ మాడా సుబ్రహ్మణ్యం గారు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,
నల్లమోతువారిపాలెం గ్రామ సర్పంచ్, బాపట్ల నియోజకవర్గం
మాడా యువసేన
బాపట్ల



సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగా వరప్రసాదరావు

పెండింగ్ బకాయిలు చెల్లించాలి : ఏపీటీఎఫ్

బాపట్ల, డిసెంబరు 31: పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగా వరప్రసాదరావు డిమాండ్ చేశారు. బాపట్ల పెన్షనర్స్ అసోసియేషన్ హాలు నందు ఏపీటీఎఫ్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎ.శేఖర్ బాబు అధ్యక్షత వహించగా వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్‌సీ, కరువు భత్యం బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జీవో నెంబరు 117ను రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన సంపాదకులు షేక్ జిలానీ మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా ఒక ఉపాధ్యాయ పోస్ట్ కూడా నియామకం జరగకపోవటం దారుణమన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పీడీ సోషలిజం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన సీపీఎస్ రద్దు చేస్తానన్న ప్రభుత్వ హామీని నిలుపుకోలేకపోవటం శోచనీయమన్నారు. ఇప్పటికైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షుడు వై ఆంజనేయప్రసాద్, ఐ విజయసారధి, ఎంసీహెచ్ రాజారత్నం పాల్గొన్నారు.

జిల్లాలోని గిరిజన సమస్యలపై పోరాటం : ఎన్‌టీఎఫ్


గిరిజనుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎన్‌టీఎఫ్ సంఘ సభ్యులు

బాపట్ల, డిసెంబరు 31: జిల్లాలోని గిరిజనుల సమస్యలపై పోరాటం చేస్తామని ఎన్‌టీఎఫ్ నాయకులు తెలిపారు. ఆదివారం జిల్లాలోని యానాది కాలనీలను సందర్శించిన నాయకులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఇళ్ళ స్థలాలు, ఓటరు గుర్తింపు కార్డు లేని వారిని గుర్తించి వారి సమస్యలను ప్రభుత్వానికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్‌టీఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షులు దేవరకొండ రాము, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల శివ, మహిళా అధ్యక్షురాలు కట్టా కామేశ్వరి, సెక్రటరి పాలపర్తి నాగరాజు, ఉపకోశాధికారి ఉయ్యాల గురవయ్య, దాసరి లక్ష్మి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నా.. పండుగరోజు కూడా పాట్లుతప్పవా?

బాపట్ల, డిసెంబరు 31: ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా.. సమ్మె చేస్తున్న స్పందించకుండా.. పండుగ రోజుల్లో కూడా మాకు పాట్లు తప్పవా జగనన్నా అంటూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు ఆటపాటలతో నిరసన తెలియజేశారు. 20 రోజులుగా బాపట్ల ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు 2023వ సంవత్సరం చివరి రోజు కావటంతో అంత్యాక్షరి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విధానాలను విమర్శించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మహిళలను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం మనుగడ కొనసాగదన్నారు. ప్రభుత్వ విధానాలకు వీడ్కోలు పలుకుతూ సమస్యలు పరిష్కరించే వారికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరం రోజు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ శిబిరం వద్దకొచ్చి నిరసన తెలియజేసి సామూహిక భోజనాలు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమానికి సీఐటీ యూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్, శరత్ నాయకత్వం వహించగా అసోసియేషన్ నాయకులు వెలగా శైలశ్రీ, సీతామహాలక్ష్మి, వసంత, హేమమాలిని, భారతి, అశ్విని, పద్మ, గీత, పార్వతి, నాగమణి పాల్గొన్నారు.


బాపట్ల ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట శిబిరంలో ఆటపాటలతో అంత్యాక్షరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

● రేపల్లె, డిసెంబరు 31:అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయ్యకపోతే ఈప్రభుత్వాన్ని ఇంటిదోవ పట్టించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. ఆదివారం జూనియర్ కళాశాల ఎదురు సమ్మె శిబిరం నిర్వహించారు. అంగన్‌వాడీలు ఆటలు, పాటలు రోడ్లమీద కోలాటం కబడ్డీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఉద్యమాల వల్ల ఇంటిదోవ పట్టిన ప్రభుత్వాలు చరిత ఉంది. ఈప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందన్నారు. మహిళా సాధికారిత సమస్యల పట్ల సానుకూలంగా


సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి

ఉన్నామంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం అబద్ధాలు ప్రచారం చేస్తుందన్నారు. జీతాలు ఇవ్వటానికి డబ్బులు లేవని చెప్పి ప్రభుత్వం ముఖ్యమంత్రి గెస్ట్‌హౌస్ కోసం రూ.450కోట్లు ఏవిధంగా ఖర్చు పెడుతుందని ప్రశ్నించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల కోసం రూ.20వేల కోట్లు కేటాయించే ప్రభుత్వానికి అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చెయ్యటానికి డబ్బులు లేవని తెలపటం సిగ్గు చేటన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, కె.ఝాన్సీ, కె.వాణి, నిర్మలాజ్యోతి, కృష్ణకుమారి, లక్ష్మణ్‌రావు, కె.రమేష్, కె.ఆశీర్వాదం, డి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

● రేపల్లె, డిసెంబరు 31:రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగనర్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జీ.నాగమల్లేశ్వరమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 20వరోజుకు చేరింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సంకల్పయాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణా కంటే అధికంగా వేతనాలు చెల్లించటంతో పాటు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన నేటికి అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రానున్న రోజుల్లో అంగన్‌వాడీలు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో భావన, గౌసియా, మోహన్‌రాణి, ఝాన్సీరాణి, త్రివేణి, రత్తమ్మ పాల్గొన్నారు.

● కొల్లూరు, డిసెంబరు 31: అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఆదివారం కొల్లూరులోని దీక్షా శిబిరం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా తమ నిరసనను కొనసాగించారు.


రేపల్లెలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వినతిప్రతం ఉంచుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బాపట్ల జిల్లాది ఘనకీర్తి : డాక్టర్ పీసీ.సాయిబాబు

బాపట్ల, డిసెంబరు 31 : రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే బాపట్లజిల్లా ఎన్నో విశిష్టతలను స్వంతం చేసుకుందని ఫోరంఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు తెలిపారు. బాపట్ల జిల్లా ఖ్యాతిని వివరించే ప్యాకెట్ క్యాలెండర్‌ను ఆదివారం టౌన్ హాల్లో ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఆంధ్రుల చరిత్రకు బాపట్ల జిల్లా శ్రీకారం చుట్టి అనేక రకాలుగా ఖ్యాతి పొందిందన్నారు. రాష్ట్రం మొత్తం మీద తొలిగా చారిత్రక యుగంలోకి బాపట్లజిల్లా ప్రవేశించిందన్నారు. తెలు గు పద్యానికి బాపట్ల జిల్లా పట్టం కట్టిందన్నారు. ఆంధ్రమహా భారతాన్ని గట్టెక్కించిందన్నారు. కవిత్రయంలో ఒకరైన ఎర్రాప్రగడను ఆస్థాన కవిగా బాపట్ల జిల్లా అందించిందన్నారు. తెలుగుతల్లికి పుట్టినిల్లుగా బాసిల్లుతుందన్నారు. తెలుగు సాహిత్యం బాపట్ల జిల్లాలోనే ఓనమాలు దిద్దుకుంది. ఆంధ్రోద్యమ పురిటిగడ్డగా బాపట్ల జిల్లా ఖ్యాతికెక్కిందన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బాపట్ల జిల్లాలో బీజం పడిందన్నారు. రెండో బుద్ధుడి గా ఖ్యాతికెక్కిన ఆచార్య నాగార్జునుడికి జన్మనిచ్చిందన్నారు. కార్యక్రమంలో న్యూస్ పేపర్‌క్లబ్ సభ్యులుపాల్గొన్నారు.


బాపట్ల ఘనకీర్తి కార్డులను విడుదల చేస్తు న్న డాక్టర్ పీసీ సాయిబాబు, న్యూస్ పేపర్‌క్లబ్ సభ్యులు

కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఆనందబాబు


కార్యకర్తల కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

కొల్లూరు, డిసెంబరు 31 : అనారోగ్య కారణాలతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబసభ్యులను మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో చిట్టినేని బాల గంగాధర్ తిలక్ సంస్మరణ సభలో మాజీ మంత్రి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన యాజలి భారతమ్మ, బలిజేపల్లి చలమయ్య, నాగళ్ళ దుర్గమ్మల కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీధర్, నాగళ్ళ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వానర సేనలా అయోధ్యరామ సేవ చేయాలి

● కన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాస్

బాపట్ల, డిసెంబరు 31 : వానర సేనలా అయోధ్యరామ సేవ చేయాలని సమరసత సేవాఫౌండేషన్ జిల్లా కన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాస్ కోరారు. బాపట్ల పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సమరసత సేవాఫౌండేషన్ జిల్లా సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ కార్యకర్తలంతా వానరసేనలా రామసేవ చేయాలని ఇంటింటికెళ్ళి రాములువారి అక్షింతలు, శ్రీరామమందిరం చిత్రపటం అయోధ్య కరపత్రం చేర్చాలని పిలుపునిచ్చారు. ఈనెలలో ధనుర్మాస మేల్కొలుపు కార్యక్రమంతోపాటు వివేకానంద జయంతి, ముగ్గుల పోటీలు, పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, సహాయ కన్వీనర్ రాయపూడి అంకమ్మచౌదరి, దేవాలయం విభాగం ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, సంస్కృతి విభాగం సహకన్వీనర్ రామిశెట్టి నరసింహారావు, సబ్ డివిజన్ కన్వీనర్ చిల్లా సత్యనారాయణ, కె.రవికుమార్, మండలకన్వీనర్ మోదడుగు సూరిబాబు, ధర్మప్రచారక్‌లు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, అక్కల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సమరసత సేవాఫౌండేషన్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్

సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీపీఐ మద్దతు

బాపట్లటౌన్, డిసెంబరు 31 : విద్యాశాఖా పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారికి సీపీఐ పూర్తిగా మద్దతు ఉంటుందని జిల్లా నాయకులు జేబీ శ్రీధర్ అన్నారు. ఆదివారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం అమలు చేయాల ని పదవీ విరమణ వయస్సు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్‌లీవ్ మంజూరు చేయాలని మహిళా ఉద్యోగులకు మెడికల్ సెలవులు అదనంగా మంజూరు చేయాలని ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చూ డాలని వంటి డిమాండ్లకు పూర్తి స్థాయిలో సీపీఐ మద్దతు ఉంటుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే వైసీపీ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

హిందూ శ్మశానవాటికకు వైకుంఠరథం అందజేత

అమృతలూరు, డిసెంబరు 31: దాతల సహకారంతో హిందూ మహాప్రస్థానంలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక మహాప్రస్థానంలో దాతలు చేకూరి సూర్యనారాయణ, కోటేశ్వరమ్మల జ్ఞాపకార్థం కుమారులు సాంబశివరావు, వెంకటరత్నం, వేదమూర్తి రాజేంద్ర ప్రసాద్‌ల ఆర్థిక సహకారంతో వైకుంఠరథంను అందించారు. ఈ రథంను వీరి బంధువులు చదలవాడ రామ్మోహనరావు, ఉష చేతుల మీదగా అందజేశారు. గ్రామస్థుల సహకారంతో రూ.25 లక్షల అభివృద్ధి పనులు చేసినట్లు పర్యవేక్ష కురాలు గుత్తికొండ శాంత కుమారి తెలిపారు. కార్యక్రమంలో మైనేని రత్నప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు వెలువోలు మదనమోహనరావు, క్రొత్తపల్లి భాస్కరరావు, బొల్లు వెంకట సూర్యనారాయణ, వెలువోలు రాజగోపాలరావు, నర్మద పాల్గొన్నారు.


శ్మశానవాటికకు వైకుంఠ రథం అందజేసిన దాతలు

ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం


అగ్నికి ఆహుతి అవుతున్న పూరిళ్లు

అమృతలూరు, డిసెంబరు 31: ప్రమాదవశాత్తు పూరిల్లు అగ్నికి ఆహుతైన సంఘటన ఆదివారం జరిగింది. మండలంలోని ప్యాపర్రు గ్రామానికి చెందిన గడ్డిపాటి బాపయ్య ఇంటిలో గుమ్మడి చినరాజు అద్దెకు ఉంటున్నారు. ఈ క్రమంలో కూలి పనులకు పొలం వెళ్లారు. మధ్యాహ్న సమయంలో ఒక్క సారిగా మంటలు వ్యాపించాయి. మంటలను గమనించిన స్థానికులు మంట లను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి ప్రయోజనం లేకపోయింది. పొన్నూరుకు చెందిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఆస్తి నష్టం సుమారు రూ.70 వేల వరకు ఉండవచ్చునని స్థానికులు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

● ఎమ్మెల్యే అనగాని



రేపల్లె, డిసెంబరు 31:నియోజకవర్గంలోని ప్రజలకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లోని ప్రజలంతా నూతనసంవత్సరంలో పాడి,పంటలతో కళకళలాడుతూ కుటుంబాలు సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమని ప్రజాపాలన ముందుకు వస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి చెందాలంటే అది టీడీపీతోనే సాధ్యమని టీడీపీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలోని రైతులకు కొత్త సంవత్సరంలో అన్ని విధాలా మేలు జరగాలని ఆయన కోరారు.

25 మందికి రక్తదానం


రక్తదానం చేస్తున్న కడపదర్గా బాబా శిష్య బృందం

రేపల్లె, డిసెంబరు 31 : అన్నిదానాలలో కన్న రక్తదానం మహోన్నతమైనదని ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని పెంపొందించుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. ఆదివారం రెడ్‌క్రాస్ వైద్యశాలలో కడపదర్గా నుంచి 10వ పీఠాధిపతి హజరత్ ఖాజా సయ్యద్ ఈనుల్లా అమీనుల్లా జన్మదినం సందర్భంగా వారి శిష్యబృందం ఆదివారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని ఇండియన్‌రెడ్‌క్రాస్ సోసైటీ బ్లడ్‌బ్యాంక్ వద్ద స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి ఈరక్తం ఎంతగానో దోహదపడుతుందన్నారు. 25మంది రక్తదానం అందించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు కొలసాని పృథ్వీ గణేష్, కమిటి సభ్యులు కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకురాలు శ్రీలక్ష్మికి ఆనందబాబు పరామర్శ

వేమూరు, డిసెంబరు 31: మండలంలోని జంపని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని సీనియర్ కార్యకర్త మన్నే శ్రీలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం ఆమె పరామర్శించారు. ఆయన వెంట బాపట్ల పార్లమెంటు స్థాయి పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ హనీఫ్, బిసి సంఘం నాయకులు పల్లా వాసుదేవరాయుడు, ఎస్సీ సెల్ నాయకులు భట్టిప్రోలు యోబు, జయప్రకాష్, వేల్పుల రవి, మహిళా విభాగం నాయకులు గవిని దుర్గ, మన్నే లక్ష్మీ, గ్రామస్థాయి పార్టీ నాయకులు కలవ మణికంఠ, పెనమర్రుకు చెందిన సీనియర్ నాయకులు మన్నే పసి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

తాడికొండ, డిసెంబరు 31: శంకర కంటి ఆస్పత్రి సహకారంతో తాడికొండలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన లభించిందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరి బండ్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం తాడికొండలోని సత్యసాయి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు 92 మందికి శుక్లం ఆపరేషన్ చేయాలన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొల్లిపర, డిసెంబరు 31 : 2023 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2024 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మండలంలోని వివిధ దేవాలయాల్లో ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు, అత్తోట, దావులూరు గ్రామాల్లోని దేవాలయాల్లో, సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తమ ఇళ్ల ముంగిట రంగు, రంగులతో ముగ్గులు తీర్చిదిద్దారు.

హామీలు నెరవేర్చకుండా అబద్ధాలా ?

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, డిసెంబరు 31: 'ఒక్కచాన్స్ ఇవ్వండి.. మీ బిడ్డగా అండగా ఉంటా.. రాజధానిని ప్రజలను అభివృద్ధిచేస్తా. అక్కచెల్లెమలకు అన్నగా ఉంటూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తా.. నవరత్నాలు తీసుకువస్తున్నా ప్రజలందరికీ మంచి చేస్తా.. అధికారం చేపట్టిన వెంటనే సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు అండగా నిలు స్తా' అంటూ జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల సందర్భంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి నేడు అమలు చేయమంటే 95 శాతం అమలు చేశానని పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. ఆదివారం తెనాలి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు 100శాతం అమలు చేశానని చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ టీడీపీ, జనసేన పార్టీల నాయకులతో కలిసి ఆలపాటి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ఇచ్చిన వాటిల్లో 85శాతం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. నవరత్నాలు మేనిఫెస్టో పాదయాత్ర హామీలు 85శాతం అమలు చేయడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారు. బైబిల్, ఖురాన్, భగవద్గీతల కన్నా మేనిఫెస్టో గొప్పదని జగన్ చెప్పిన మాటలు ఆయన పాలనలో నీటిమూటలుగా మిగిలాయి. రాష్ట్రంలో ప్రతి పేదవాడిని అణగారిన వర్గాలను ఆదుకుంటామని చెప్పి మాట తప్పను మడమ తిప్పనంటూ చెప్పి కార్యాచరణలో మాత్రం గాలికి వదిలేశారు. అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలు, నవరత్నాల పేరుతో దోచుకోవటం జగన్‌కే సాధ్యమైంది. జగన్ పాలనలో రాష్ట్రంలో అరాచకత్వం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు తాగడానికి నీరు దొరకడంలేదు కానీ మద్యం మాత్రం ఏరులైపారుతుంది. సొంత నియోజవర్గం పులివెందుల్లోనూ ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగన్ పాలనలో ఏ ఒక్క వర్గమైన సంతోషంగా ఉందా అని ప్రశ్నించారు. ఉల్లిగడ్డకు బంగాళదుంపకు తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో ఉండటం మనం చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. ఎస్సీ ఎస్టీ నిధులను కూడా పక్కదోవ పట్టించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు. స్థానిక ఎమ్మెల్యేలను మార్చడం కాదు నువ్వే పనికి రానివాడవని ప్రజలు త్వరలో తీర్పు చెప్పబోతున్నారని అన్నారు. పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, జనసేన హరిదాసు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



హామీలను అమలుచేయడంలో విఫలం అంటూ కరపత్రాలు చూపుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ, జనసేన నాయకులు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

● ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి

కొల్లిపర, డిసెంబరు 31: ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. ఆదివారం కొల్లిపరలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు ఆట, పాటలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, అంగన్‌వాడీలందరికి సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కోటా చంద్రశేఖర్, అంగన్‌వాడీ నాయకులు నిర్మలజ్యోతి, సీతమ్మ, డి.శివపార్వతీ, ఆదిలక్ష్మి, గుంటూరు స్వర్ణలత, దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత, మాధవీలత పాల్గొన్నారు.



కొల్లిపరలో ఆటలతో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



కృష్ణానదిలో ఏర్పాటు చేసిన గాలు మార్గాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొల్లిపర, డిసెంబరు 31 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆదివారం కొల్లిపర సమీపంలో కృష్ణానదిలో ఏర్పాటు చేసిన గాలు మార్గాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైతుల సహకారంతో కృష్ణానదిలో గాలు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. దీని వల్ల రైతులకు రవాణా ఖర్చు తగ్గుతుందన్నారు. కొల్లిపర నుంచి కృష్ణాజిల్లా వెళ్ళటానికి అతి దగ్గరగా ఉంటుందన్నారు. లంక రైతులకు కూడా ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి, నాయకులు కల్లం వీరారెడ్డి, గుడిబండి మణిరెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, గుడిబండి జనార్ధనరెడ్డి, లంక రైతులు తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం



డప్పు కళాకారుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కళల కాణాచి సంస్థ సభ్యులు

తెనాలి, మారీసుపేట డిసెంబరు 31: మండల పరిధిలోని కొలకలూరు గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన డప్పు కళాకారుడు బీసిపోగు రవి కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని కళల కాణాచి ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు ఆదివారం అందించారు. ముందుగా డప్పు కళాకారుడు రవి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అధ్యక్షుడు బుర్రా సాయిమాధవ్ ఆదేశం మేరకు తుది కార్యక్రమాల కోసం ఆర్థిక సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కొండమూది రమేష్, కాణాచి సభ్యులు పాల్గొన్నారు.

మానవత సంస్థ డైరీ ఆవిష్కరణ



వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని సన్మానిస్తున్న మానవత సభ్యులు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల లైబ్రరీలో ఆదివారం మానవత సంస్థ సభ్యులు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత అధ్యాపకుడు తుమ్మల రంగారావు, మాస్టర్ అథ్లెటిక్స్‌లో 97 ఏళ్ల వయస్సులోనూ పాల్గొంటున్న జొన్నలగడ్డ నారాయణమూర్తి, బాలసాహిత్యవేత్త అబ్దుల్ హకీం జాని, ఆధ్యాత్మిక ప్రవచకులు నాగభైరవ గంగాపార్వతిలను సత్కరించారు. ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శారద, కళ్యాణి, ప్రసాద్, శ్రీనివాసబాబు, సోమయ్యశాస్త్రి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఎన్నిక

తెనాలి అర్బన్, డిసెంబరు 31: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కవిరాజా పార్కులో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా మొవ్వా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కొలసాని వెంకటకోటయ్య, కార్యదర్శిగా ప్రసాదం పూర్ణచంద్రరావు, సంయుక్త కార్యదర్శి పుచ్చల కోటిరెడ్డి, కోశాధికారిగా ఆదినారాయణ, సభ్యులుగా ఈశ్వర్‌చంద్, రామ్మూర్తి, అజ్గర్ ఆలీ, బొబ్బా వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎంఎల్ జగదీశ్వరాంబ ప్రకటించారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి

తెనాలి క్రైం, డిసెంబరు 31: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి దంపతులు ఆదివారం సువర్చల సమేత పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, వేద పండితులు జస్టిస్ జోతిర్మయి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్‌టీ శివ, ఈవో అవుతు శ్రీనివాసరెడ్డిలు స్వామివారి జ్ఞాపికను అందించారు. పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తనా బృందం సేవా సమితి సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముగ్గులేసి అంగన్‌వాడీల వినూత్న నిరసన



రోడ్డుపై ముగ్గులు వేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ వర్కర్లు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రోడ్డుపై ముగ్గులు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. విజయవాడ రోడ్డులో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద మార్జిన్‌లో పెద్ద ఎత్తున ముగ్గులు వేసి డిమాండ్లను ఉదహరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం దిగి వచ్చి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించే వరకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు 20 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమని, ఎన్నికల తరుణంలో కూడా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దె దింపడమే మార్గమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ల సంఘం నేతలు అనూరాధ, జ్యోతి, కుమారి, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

శంకరుడి దాతృతం అజరామరం : ఎమ్మెల్యే



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : రూ.కోట్ల విలువైన భూమిని దానం చేసిన కాకుమాను శంకరుడు దాతృతం అజరామరమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. బోసురోడ్డులోని శంకరుని సత్రంలో ఆదివారం 107వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్రంలో వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు కాకుమాను శరత్‌బాబు ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 700 మందికి దుప్పట్లు పంపిణీ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన ప్రాంతంలో ఉన్న సత్రం వ్యాపార సముదాయాల ద్వారా ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. ఈవో పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

● మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తెనాలి, మారీసుపేట డిసెంబరు 31: పట్టణంలో పేదప్రజల కోసం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లకు దాతల సహకారం అభినదనీయం అని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌లో ఆదివారం సుంకర వెంకట సాంబశివరావు వర్ధంతి సందర్భంగా భార్య చారుమతి, కుమారుడు సుంకర భువన్, విన్ను, కుమార్తె సాహితిల సహకారంతో అన్నదానం చేశారు. మాజీ మంత్రి ఆలపాటి పాల్గొని పేదలకు ఆహారం పంపిణీ చేశారు. శివాజిచౌక్ లోని అన్న క్యాంటీన్‌లో కొత్త సత్యనారాయణ చౌదరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి రమేష్, సోమవరపు సాంబశివరావు, ముళ్ళపూడి వెంకట్, గోగినేని రమేష్, మాదల కోటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరావు, సయ్యద్ షావుల్, గుమ్మడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ద్రోహి జగన్

తాడికొండ, డిసెంబరు 31: సీఎం జగన్మోహన్‌రెడ్డి గిరిజనులకు ద్రోహం చేశారని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తాడికొండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనాభివృద్ధి లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, సంక్షేమ పథకాలు, రుణాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చటానికి చంద్రబాబు సీఎంగా వస్తారన్నారు.










బాపట్ల రథం బజారులో ఏర్పాటు చేసిన స్వీట్ షాపులు


యువ గ్రూప్ న్యూఇయర్ ఈవెంట్‌లో సంగీతాలాపన చేస్తున్న కళాకారులు

నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబు

బాపట్ల, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలకు బాపట్ల నియోజకవర్గం ముస్తాబైంది. నాయకులు, అధికారులు వారివారి కార్యాలయాల వద్ద శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆత్మీయులు, అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రత్యేక కార్యక్రమాలను సిద్ధం చేశారు. వ్యాపారులు పెద్దఎత్తున స్వీట్‌షాపులు, బేకరీల వద్ద కేక్‌లు, మార్కెట్‌లలో ఫ్రూట్స్ దుకాణాలు, పూలమార్కెట్‌లో దండలు, బొకేల విక్రయాలు ఊపందుకున్నాయి. ఆదివారం ఉదయం నుంచే దుకాణాలు వెలిశాయి. ప్రధాన రాజకీయపార్టీల నాయకులు శిబిరాలను ఏర్పాటు చేశారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి దుకాణాలు పెట్టారు. అదేవిధంగా సూర్యలంకరోడ్డులోని టౌన్‌హాల్లో యువగ్రూప్ వారు న్యూఇయర్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. యువత పెద్దఎత్తున చేరుకొని సందడి చేశారు. సోమవారం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించే ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్‌లు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాగద్వేషాలకు, బేదాభిప్రాయాలకు అతీతంగా అందరు ఐక్యంగా అడుగులు వేయాలన్నారు. నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో ప్రజలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.


కర్లపాలెంలో మిఠాయి కొట్టు వద్ద వినియోగదారుల కోలాహలం

● కర్లపాలెం, డిసెంబరు 31: కర్లపాలెంలో మండలంలోని 15 సచివాలయాల్లో నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలికేందుకు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతోపాటు మండల ప్రజలు ఘనంగా ఏర్పాట్లు చేశారు. కర్లపాలెంలో 100కుపైగా మిఠాయి దుకాణాలను బేకరీలను ప్రత్యేకంగా అలంకరించి రోడ్లపై దుకాణాలను ఏర్పాటు చేశారు. దుకాణాలన్నీ వినియోగదారులతో కిటకిటలాడాయి. కర్లపాలెం సెంటర్ అంతా నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ముస్తాబైంది. నూతన సంవత్సర కేక్‌లను కట్ చేసేందుకు ఎవరి స్థాయిలో వారు భారీ ఏర్పాట్లను చేసుకున్నారు. పలుపార్టీల నాయకులు, అధికారులు, ప్రజలు సర్వత్రా నూతన సంవత్సర వేడుకల్లో మునిగితేలారు.


భట్టిప్రోలులో దుకాణాల వద్ద మిఠాయిలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

● భట్టిప్రోలు, డిసెంబరు 31 : 2023 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2023 సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు ప్రజలు ఉత్సాహంగా ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. గృహాలను విద్యుత్ దీపాల తో అలంకరించి ఇంటి ముందు రంగవల్లికలతో నూతన సంవత్సరానికి స్వాగ తం పలికేందుకు పోటీలు పడి వివిధ రంగులతో ముగ్గులను తీర్చిదిద్దారు మహిళలు. రకరకాల స్వీట్లతో నిర్వాహకులు దుకాణాలను ఏర్పాటు చేయగా మిఠాయిలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఉత్సాహంగా దుకాణాల వద్దకు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. రంగులను తీసుకువెళ్లేందు కు ప్రజలు దుకాణాల వద్దకు రావడంతో రోడ్లన్నీ సందడిగా మారాయి. యువత వేడుకలు నిర్వహించుకునేందుకు కేక్‌లను కొనుగోలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆదివారం సాయంత్రం నుండే మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సర సందడి కనిపించింది. అధికారులకు సహకరించి ప్రశాంతంగా ప్రమాదాల రహితంగా వేడుకలు జరుపుకోవాలని ఎస్‌ఐ అంబటి చంద్రశేఖర్ కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ బృందాలు పర్యటిస్తున్నాయని ఎవరైనా అల్లర్లకు పాల్పడినా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని చంద్రశేఖర్ హెచ్చరించారు.

మునిసిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

● మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : మునిసిపల్ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆలపాటి సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, కరోనా సమయంలో మునిసిపల్ కార్మికులు ప్రాణాలకు తెగించి పని చేసినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెత్తిమీద చేతులు పెట్టి ముద్దులు ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక ప్రతి వర్గాన్ని ఇబ్బందులు పాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో రకాల పనులు వేస్తూ ప్రజలను పీడిస్తున్న ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వలేరా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకోవడం అక్రమ కేసులు బనాయించడం తప్ప మరేం సాధించేమీ లేదన్నారు. అన్నివర్గాలకు కంటకంగా మారిన ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మిక వర్గం ధృడనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, సుంకర హరికృష్ణ పాల్గొన్నారు.


మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి

కార్మికుల మొర ఆలకించాలి...

ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా కార్మికుల మొర ఆలకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మునిసిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారి ఆందోళనలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు షేక్ హుస్సేన్‌వలి, ములకా శివసాంబిరెడ్డి, బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : విరాట్ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘం న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. మారీసుపేటలోని జీవీఆర్ ఫంక్షన్ హాల్లో సంఘ అధ్యక్షుడు బ్రహ్మాచార్యుల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాకతీయ బ్యాంకు ఛైర్మన్ డీఎల్ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం దోహదపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది వెలినేని రాఘవయ్య, గ్రంథి చంద్రమౌళేశ్వరరావు, నాగేశ్వరరవు, దుర్గాప్రసాద్, పోతురాజు, వెంకట్, నాగార్జున పాల్గొన్నారు.


సంఘ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

యాదవ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ..

పట్టణంలోని ఎ-1 ఫంక్షన్ హాలులో ఆదివారం యాదవ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంఘ సంక్షేమానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గడవర్తి సుబ్బయ్య, తాడిబోయిన లక్ష్మీనారాయణ, పెదబాబు, మైలా సుదీర్, అంబరీషుడు, కొత్తగొర్ల శ్రీనివాసరావు, నాగరాజు, అంకమ్మరావు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.






ఔషధ మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ వై వెంకటేశ్వరరావు తదితరులు

సిరిధాన్యాలపై అశ్రద్ధే అనారోగ్యానికి మూలం

● డాక్టర్ ఖాదర్‌వలి

వట్టిచెరుకూరు, డిసెంబరు 31: ప్రజలు అవసరాలను పక్కకు నెట్టి అనుకరణలకు ప్రాధాన్యతనిస్తూ బానిసలవ్వడం వల్లనే అనారోగ్యంతో పాటు వివిధ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. మండలంలోని పుల్లడిగుంటలో రైతునేస్తం ఫౌండే షన్ ఆవరణలో ఆదివారం సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అంశంపై 269వ అవగాహన సదస్సుకు డాక్టర్ ఖాదర్‌వలి ముఖ్యఅతిథిగా హజరై పూర్వీకుల ఆహార అలవాట్లు, చిరుధాన్యాలను పక్కన పెట్టి ఇతర ఆహా ర ధాన్యాలపై మక్కువ చూపిస్తున్నారన్నారు. వీటి ఫలితమే అనారోగ్యా ల పాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో చత్తీస్‌ఘడ్ స్టేట్ మెడిసినల్ ప్లాంట్ బోర్డు సీఈవో జేఏ చంద్రశేఖర్‌రావు, నాబార్డ్ డీడీ ఎం శరత్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ మాధురి, సేంద్రియ రైతులు శివనాగేశ్వరరావు, శబరీనాథ్, ప్రముఖులు తిరుపతిరావు, సీహెచ్ సూర్యనారాయణతో పాటు రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ వై వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొ న్నారు. వారికి కొర్ర విత్తనాలు, ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.

యువత రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలి

● లక్ష్యంతో దోస్త్, టీడీపీ ఆధ్వర్యంలో క్రీడాకిట్ల పంపిణీ

దుగ్గిరాల, డిసెంబరు 31: మంగళగిరి నియోజకవర్గస్థాయిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆధ్వర్యంలో త్వరలో జరుగను న్న ఎంపీఎల్(మంగళగిరి ప్రీమియర్‌లీగ్), దోస్త్ ఆధ్వర్యంలో జరుగను న్న సంక్రాంతి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు యువతను ప్రోత్సహిస్తూ క్రీడా కిట్లను ఆదివారం అందించారు. దోస్త్ అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ, ఇన్‌సాన్ గ్యాస్ ప్రతినిధి గద్దె శ్రీనివాస్‌ల సహకారంతో దుగ్గిరాల, పరిసర గ్రామాలకు చెందిన క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ కిట్‌లను అందించారు. టీడీపీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, వల్లూరు నరసింహారావు, దేవరపల్లి మహేష్, నక్కా చిరంజీవి, పర్వతనేని హర్ష, కాకాబాబు, జంపాల నరేం ద్ర, అంచా శ్రీను. లంకా ఫణిసోదరులు, కీర్తిప్రసాద్, పవన్, సాంబశివ రావు, ప్రసాద్, బెజవాడ సాయి, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో తెనాలి క్రీడాకారుల ప్రతిభ

● ఏడుగురికి బంగారు పతకాలు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : నేషనల్ ట్రెడిషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెనాలి తైక్వాండో అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చూపారు. రేపల్లెలో ఈ నెల 30న జరిగిన పోటీల్లో కేఎస్‌ఆర్ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు రసూల్, అభిరామ్, జ్యోతేంద్ర, సోమశేఖర్, మహిధర్, జాన్‌తేజ, డార్విక్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆదిల్ అహ్మద్, జానకిరామ్, చరణ్, ఫాతిమ, సాయిఅక్షయ్, సీరాజుద్దీన్ సిల్వర్ మెడల్ సాధించగా, మరో ఎనిమిది మంది క్రీడాకారులు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఆదివారం స్థానిక అకాడమీలో అభినందించారు. భాస్కరుని శ్రీనివాసరావు, కొత్త రామారావు, కోచ్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన క్రీడాకారులతో కోచ్ శ్రీనివాసరావు

ఆర్యవైశ్యుల సంక్షేమానికి సహకారం

● ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : పట్టణంలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ హామీ ఇచ్చారు. పట్టణ ఆర్యవైశ్య నూతన కమిటీ సమావేశం, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటున్నారని, వారి సంఘ అభివృద్ధికి తమవంతు భాగస్వామ్యం అందిస్తామన్నారు. అనంతరం కమిటీ అధ్యక్షుడిగా అచ్యుత సాంబశివరావు, పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సాధుప్రతాప్, దేను శ్రీనివాసరావు, మాలేపాటి హరిప్రసాద్, గొడవర్తి సాయిహరేరామ్, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ఆర్యవైశ్య సంఘ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్


చిరువ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ

దుగ్గిరాల, డిసెంబరు 31: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో చిరువ్యాపారులకు తోపుడుబండ్లను ఆదివారం అందించారు. మండలగ్రామం తుమ్మపూడిలో చిరువ్యాపారులు ఆర్థిక ఇబ్బందులతో తోపు డు బండ్లు కొనలేక అవస్థలు పడుతున్నామని, స్థానిక నాయకుల ద్వారా నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేశ్ చిరువ్యాపారుల కుటుం బాల్లో ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచాలంటూ, తమవంతు సహకారం అం దించాలనే లక్ష్యంతో తోపుడు బండ్లను పంపినందుకుగానూ షేక్ అమీర్, తోటకూర సాంబయ్యలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యువతకు క్రికెట్‌కిట్‌ను అందించారు. గుంటూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల తె.దేపా అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి, మాజీసర్పంచ్ నర్రా శ్రీనివాసరావు, మండల ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి బుస్సా నాగరాజు, మైనార్టీసెల్ అధ్యక్షుడు జలాలుద్దీన్, షేక్ ఖాదర్‌బాషా, కొమర వీరప్రసాద్, హసన్‌బేగ్, ఇస్మాయిల్, నాగూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



















ప్రజాయుద్ధం న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

తుళ్లూరు డిసెంబరు 31: అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య రూపొందించిన ప్రజా యుద్ధం క్యాలెండర్‌ను తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో పలువురు రైతు జేఏసీ నాయకులు, బాల బాలికలతో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా రాజధాని పరిరక్షణ సమితి నాయకులు బెల్లంకొండ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో బాలకోటయ్య మాట్లాడు తూ 55 నెలల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నా రు. అన్ని సామాజిక వర్గాలు రోడ్లపైకి వచ్చారని చెప్పారు. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధ్వంసం కూడా మొదలైందన్నారు. మూడు రాజధానుల మూర్ఖపు పట్టుదల కారణంగా వైసీపీలో ముసలం పుట్టిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఆ పార్టీని వీడుతున్నారన్నారు.ప్రభుత్వ వ్యతిరేకతను సమర్థవంతంగా వినియోగించుకొని ప్రతిపక్ష పార్టీలు పోరాడాలని సూచించారు. ఉద్యమ శక్తులను గౌరవించి అసెంబ్లీకి పంపాలన్నారు. పారిశ్రామిక వేత్త వెలగపూడి గోపాల కృష్ణ మాట్లాడుతూ తాను అమరావతికి మద్దతు పలికానని బీజేపీ సస్పెండ్ చేసిందన్నారు. ఆ తరువాత బీజేపీ అమరావతికి మద్దతునిచ్చిందన్నారు. రాజధాని రైతుల పోరాటం మరువలేనిదన్నారు. మహిళలు పడ్డ కష్టాలు వర్ణనాతీతమన్నారు. అమరావతి ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనర్ పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ, రాజధాని ఉద్యమం ఇంతటితో ఆగలేదన్నా రు. రేపటి నుంచి భవిష్యత్తు కార్యచరణతో ముందుకు వెళతుందన్నారు రాబోవు ఎన్నికల్లో అమరావతి సత్తా చూపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో నవతరం పార్టీ అధ్యక్షుడు రావుల సుబ్రమణ్యం జనసేన పార్టీ నాయకు లు ఎర్రగోపు నాగరాజు, బీఎస్‌ఎన్‌ఎల్ విశ్రాంత అధికారి వేములపల్లి విఠల్, రైతు సమాఖ్య నాయకులు కల్లెం రాజశేఖర్‌రెడ్డి, ఆకుల ఉమామహేశ్వరరావు, కాటా అప్పారావు, గోవిందమ్మ, నార్ల రాజేష్ తదతరులు పాల్గొన్నారు.


రైతు ధర్నా శిబిరంలో ప్రజా యుద్ధం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పోతుల బాలకోటయ్య , జేఏసీ నేతలు, బాల బాలికలు

చేనేతకు చేయూత: బలరాం

చీరాల, డిసెంబరు 31: నియోజకవర్గంలోని నేతన్నలను అన్నివిధాల బలోపేతం చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. అందుకు సహకార ఉత్పత్తి, విక్రయ కేంద్రాలు దోహదపడతాయని చెప్పారు. మండల పరిధిలోని దేవాంగపురి పంచాయతీ అయోధ్యనగర్‌లో నూనతంగా ఏర్పాటుచేసిన శుభోదయం చేనేత పారిశ్రామికుల సహకార, ఉత్పత్తి, విక్రయ కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఉన్న నేతన్నలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. పరస్పర సహకార సంఘాల చేయూతను సద్వినియోగం చేసకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉద య్‌కుమార్, మాచర్ల మోహనరావు, మేడా వెంకట్రావు, ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, దేవన వీరనాగేశ్వరరావు, సజ్జా శ్రీనివాసరావు, కొలుకుల కుమార్, భూసం పుణ్యవతి, బాలసుబ్రమణ్యం, తిరువీధుల సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరాం



ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

దగ్గుబాడు (పర్చూరు), డిసెంబరు 31 : కారంచేడు మండలం దగ్గుబాడులో ప్రాణహిత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే మసీద్ సెంటర్ సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక చర్చి కాంపౌండ్‌లో వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 250 మంది రోగులకు పరీక్షలు చేసినట్టు మండల కోఆప్షన్ సభ్యుడు ముల్లా నూర్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పృధ్వి, డాక్టర్ శివానీ రోగులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో గడ్డం ధర్మానందరావు, గడ్డం నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.















తెలుగు మహాసభలను జయప్రదం చేయాలి

అద్దంకి టౌన్, డిసెంబరు 31: తెలుగువైభవాన్ని చాటే 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు జనవరి 5,6,7 తేవాలలో రాజమండ్రిలో జరుగుతాయ ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ సభలలో కవులు, కళా కారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం రోటరీ క్లబ్ కార్యాలయంలో సాహితి మిత్ర మండలి ఆధ్వర్యంలో మహాసభలకు సంబం ధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలిరెడ్డి, శ్రీనివాసరావు, వీరయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏలూరి

మార్టూరు, డిసెంబరు 31: మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ క్యాలెం డర్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తమ సమస్యలను ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృ షి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు కె.పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.











టీడీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

» నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య



మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండయ్య

చీరాల, డిసెంబరు 31: టీడీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని 24వ వార్డు పార్టీ కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేశారు. వార్డు అధ్యక్షుడిగా వావిలపల్లి రమేష్, ఉపాధ్యక్షుడిగా కల్లేపల్లి రమణారావు, ప్రధాన కార్యదర్శిగా పోలాకి రమణ, ఇతర కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వార్డులో టీడీపీని బలోపేతం చేయటంలో బాధ్యతలు స్వీకరించిన నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.

కార్యక్రమంలో నాయకులు గౌరీ అమర్‌నాథ్, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, లావేటి శ్రీనివాసతేజ, ఉసురుపాట సురేష్, గంజి పురుషోత్తమ్, కర్పూరపు సుబ్బలక్ష్మి, కొండ్రు రత్నబాబు, పైలా శ్రీనివాసరావు, గంగవరపు వెంకన్న, పులిపాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతూ పట్టుబడ్డ విద్యుత్ సిబ్బంది

అద్దంకి, డిసెంబరు 31: అద్దంకి పట్టణంలోని శింగరకొండ రోడ్డులో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలోని విద్యుత్ ఏఈ కార్యాలయంలో పేకాట ఆడుతుండగా పోలీసులు దాడులు చేయటం తో నలుగురు సిబ్బంది పట్టుబడ్డారు. పోలీసుల కథనం మేరకు.. విద్యుత్ సిబ్బంది పేకాట ఆడుతుండగా ఆదివారం సాయంత్రం పోలీసులు దాడులు చేశారు. నలుగురు విద్యుత్ సిబ్బందిని అదుపులోకి తీసుకొని రూ.14,350 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు. విద్యుత్ సిబ్బంది పేకాట ఆడుతూ పట్టుబడటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. నలుగురు సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు ఈఈ నల్లూరి మస్తానరావు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి


అద్దంకి, డిసెంబరు 31: భార్య కాపురానికి రాలేదని యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన తన్నీరు ఆంజనేయులు(33)కు ముండ్లమూరు మండలం పోలవరంకు చెందిన యువతితో వివాహమైంది.

మనస్పర్థలతో ఐదు సంవత్సరాలుగా భార్య కాపురానికి రాలేదు. దీంతో మనస్తాపానికి గురైన ఆంజనేయులు శుక్రవారం రాత్రి ఇంట్లో పురుగుమందు తాగాడు. శనివారం ఉదయం కుటుంబసభ్యులు గమనించి ఒంగోలు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. రిమ్స్ నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.






ప్రియతమ శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు...







































ఆట, పాటలతో అంగన్‌వాడీల నిరసన

- 20వ రోజుకు చేరిన సమ్మె
- ప్రభుత్వ తీరుపై కార్యకర్తల ఆగ్రహం

చీరాల, డిసెంబరు 31: అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ఆట, పాటలతో నిరసన తెలిపారు. తమ న్యాయమైన కోర్కెలు సాధించుకునే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిల్చొని నిరసన

అద్దంకి టౌన్, డిసెంబరు 31: తమ సమస్యలు పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాడతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జి.శారద, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

హామీలను అమలుచేయాలి

బల్లికురవ, డిసెంబరు 31: ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆటపాటలతో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుచేయలేదని, మాట తప్పటం మడమ తిప్పటం అంటే ఇదేనా అని వారు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

కార్య క్రమంలో సంఘ నేతలు నాగమణి, సరస్వతి, జ్యోతి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.


చీరాలలో మ్యూజికల్ చైర్స్ ఆడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు


అద్దంకి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఒంటి కాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున అంగన్‌వాడీ కార్యకర్తలు


బల్లికురవ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కనీస వేతనం ఇవ్వాలి

చినగంజాం, డిసెంబరు 31: గౌరవ వేతనం కాకుం డా కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అంగన్‌వాడీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆది వారం 20వ రోజుకు చేరుకుంది. సమ్మెపై ప్రభుత్వం స్పందించ కుండా మొండివైఖరిని ప్రదర్శించడం సరికాదని అంగన్‌వాడీలు విమర్శించారు. బెదిరింపులకు భయపడేది లేదని, పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఖోఖో ఆడుతూ అంగన్‌వాడీలు, ఆయాలు నిరసన తెలిపారు.

కార్యక్రమంలో మండల పరిధి లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.


చినగంజాం: ఖోఖో ఆడుతూ నిరసన వ్యక్తంచేస్తున్న అంగన్‌వాడీలు

జనకంఠక పాలనకు స్వస్తి పలకాలి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్
- నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అద్దంకి, డిసెంబరు 31: నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతనోత్సహం, నూతనోత్తేజం, నూతన ఆలోచనలతో జనకంఠక పాలనకు స్వస్తి పలికేం దుకు మహిళలు, యువత నడుం బిగించి కదం తొక్కాల ని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో అన్నిరకాలుగా వైఫ ల్యం చెందిన రాష్ట్రాన్ని మళ్ళీ చక్కగా పరిపాలించి, గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టే చంద్రబాబు మరలా ముఖ్యమంత్రిగా వస్తారని అన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో మంచి రోజులు వస్తాయని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల కోసం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి నిత్యం పరితపించే నిత్యశ్రామికుడు చంద్రబాబుకు తోడుగా నిల వాలని కోరారు.

భగవద్గీతతో పరిజ్ఞానం

బల్లికురవ, డిసెంబరు 31: ప్రతిరోజు భగవద్గీత చదవటం కాని, వినటం చేస్తే ప్రజలలో పరిజ్ఞానం పెరుగుతుందని చిలకలూరిపేటకు చెందిన ఇందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు యద్దనపూడి వీరాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చెన్నుపల్లి, కొండాయపాలెం గ్రామాలలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత గ్రంథాల గురించి వివరించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు యద్దనపూడి రామాంజనేయులు, చిర్రా వెంక ట్రామిరెడ్డి, గంగయ్య, కోటేశ్వరమ్మ, సామ్రాజ్యమ్మ, పొట్లూరు పుల్లయ్య, స్వర్ణ నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

చీరాల, డిసెంబరు 31: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికు లు చేపట్టిన సమ్మె ఆదివారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. సం ఘీభావం తెలిపిన సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఎస్.బాబూరావు మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులను కనిపించే దైవాలుగా పోల్చిన సీఎం జగన్, ప్రభుత్వ పాలకులకు వీరి డిమాండ్లను పరిష్కరించేందు కు మనసు రాకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఎందుకు ఇవ్వరని ప్రశ్నిం చారు.


చీరాలలో అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు


అద్దంకి: మున్సిపల్ కార్యాలయం వద్ద ఒంటికాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫె డరేషన్ పట్టణ అధ్యక్షుడు నూతలపాటి రాజు, కార్యదర్శి ఎండ్లూరి సింగయ్య, కోశాధికారి మానికల శంకర్, బడుగు కుమారి, గూడూరు కోటేశ్వరమ్మ, వై.సంధ్య, బి.విజయమ్మ, ఆంజనేయులు, రేణుమాల నాగరాజు, గూడూరు శిరీష, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుతోనే సమ్మె

అద్దంకి టౌన్, డిసెంబరు 31: మున్సిపల్ కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. అద్దంకి మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కా ర్మికులు చేపట్టిన సమ్మె ఆదివారానికి 6వ రోజుకు చేరు కుంది. అద్దంకి మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో కార్మికులు ఒంటి కాలిమీద నిల్చొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పెనుబాక ఆదాము, గాలి బీష్మా, బత్తులు కృష్ణ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం కష్టపడి పనిచేయాలి


జనసేన నేతలతో ఈదర హరిబాబు

అద్దంకి, డిసెంబరు 31: అద్దంకి నియోజకవర్గంలో టీడీ పీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం కష్టపడి పని చేయాలని జడ్పీ మాజీ చైర్మన్, జనసేన నేత ఈదర హ రిబాబు అన్నారు. జనసేన నియోజకవర్గ నేతల సమావేశం ఆదివారం స్థానిక శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వచ్చే వారం నుంచి మండలాల స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో జనసేన నేతలు సాధు వెంకటేష్, గాదె రామాంజనేయులు, కొట్టే నరసింహ, కసుకుర్తి హనుమాన్, బత్తుల చందు, వినోద్, కాశీచరణ్, వెంకటరావు, అన్నాబత్తిన వెంకట్, తది తరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కుటుంబాల్లో ఆనందం


బీరం సుందరరావును సన్మానిస్తున్న సృజన బృందం

అద్దంకి టౌన్, డిసెంబరు 31: అద్దంకి సాహిత్య సంపదను, చరిత్రను అమెరికాలో జరిగిన తానా మహాసభలలో పాల్గొని వివరించిన సాహితీవేత్త బీరం సుందరరావు అభినందనీయులని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం స్థానిక చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో సృజన సాహిత్య సమావేశం గాడేపల్లి దివాకరదత్తు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బీరం సుందరరావు తానా సభ విశేషాలను తెలియజేశారు. ఉమ్మడి కుటుంబాలకు దూరమయ్యేకొద్దీ ప్రపంచవ్యాప్తంగా మానవుడు ఆనందానికి, మనశాంతికి దూరమవుతున్నారని సుందరరావు అన్నారు. అమెరికాలో తరగతి గదులు, యూనివర్శిటీలలో లైబ్రరీలు ఎంతో ఆకర్షించాయన్నారు. అనంతరం సుందరరావును సృజన బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రావూరి రంగయ్య, పాలపర్తి జ్యోతిష్మతి, ఆర్వీ రాఘవరావు, శేషతల్పసాయి, వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), మన్నం త్రిమూర్తులు, డీవీఎం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

7న తనికెళ్ళ భరణికి జీవిత సాఫల్య పురస్కారం

అద్దంకి, డిసెంబరు 31: పట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ జీవిత సాఫల్య పురస్కారం 2024ను కవి, నటుడు, సినీ రచయిత, నాటక రచయిత తనికెళ్ళ భరణికి అందజేయనున్నట్లు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. 800కు పైగా సినిమాలలో నటించటం, 52 చిత్రాలలో సంభాషణలు, రెండు చిత్రాలకు తనికెళ్ల దర్శకత్వం వహించారన్నారు. ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు అద్దంకి పట్టణంలోని కామేపల్లి కల్యాణ మండపంలో పురస్కారం అందజేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

గురుకుల విద్యార్థినులకు మాదిరి ప్రశ్నపత్రాల పంపిణీ


గురుకుల పాఠశాల విద్యార్థినులకు మాదిరి ప్రశ్నపత్రాలను అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకి టౌన్, డిసెంబరు 31: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో ఆదివారం గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు మాదిరి ప్రశ్నపత్రాలను అందజేశారు. శంఖవరప్పాడుకు చెందిన సోము రమణారెడ్డి సహకారంతో శింగరకొండలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు మాదిరి ప్రశ్నపత్రాల బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, ప్రిన్సిపాల్ దుర్గాగాయత్రి, లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

శంఖారావం సభకు ముమ్మర ఏర్పాట్లు

- పర్యవేక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, డిసెంబరు 31 : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఈనెల 5న చేపట్టనున్న శంఖారావం సభకు కనిగిరిలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పట్టణ సమీపంలోని చాకిరాల సమీపంలోని సభాస్థలం వద్ద ఏర్పాట్లలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కొలతలు వేశారు. దాదాపు 2లక్షల మంది సభకు హాజరవుతారని అంచనా వేసి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అక్కడకు సమీపంలోనే హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అదే ప్రాంతంలో భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. ఉగ్ర వెంట పార్టీ మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులరెడ్డి, వీవీఆర్ మనోహరరావు(చిరంజీవి), సిద్దాటపు వెంకటరెడ్డి, తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, అబ్దుల్లా, జంషీర్, గండికోట రమేష్ పాల్గొన్నారు.

- తెరపైకి వైవీ, జంకె పేర్లు
- ఇచ్చిన హామీ గురించి తేల్చాలని ఓ ఎమ్మెల్యే అధిష్ఠానంకు సమాచారం
- ఆయనతో ఐప్యాక్ ప్రతినిధుల సుదీర్ఘ భేటీ

జగన్నాటకం

వైసీపీ అభ్యర్థుల ఎంపికపై తుది దశలో పడిన పీటముడి సరికొత్త పంథాలోకి మారే అవకాశం కనిపిస్తోంది. ఎంపీ మాగుంటకు కొత్త షరతులు విధించి దూరంగా పెట్టిన సీఎం జగన్.. తన బాబాయి అయిన మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని రంగంలోకి తెచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆ వ్యూహంతోనే మాగుంట, బాలినేని మైత్రిని దెబ్బకొట్టేందుకు సరికొత్త వ్యూహానికి తెరతీశారు. బాలినేనికి అవసరమైతే గిద్దలూరు స్థానాన్ని కేటాయిస్తామని, రెండుస్థానాల్లో మీరు సూచించిన అభ్యర్థులకు అవకాశం ఇస్తామని ఆశ పెట్టినట్లు కూడా తెలుస్తోంది. తాజాగా మార్కాపురం నుంచి ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేరు తెరపైకి రావడం అందుకు ఉదాహరణగా చెబుతున్నారు. అదేసమయంలో ఉమ్మడి జిల్లాలోని ఓ సీనియర్ ఎమ్మెల్యేతో శనివారం ఐప్యాక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఎన్నికలకు అవసరమైన ఆర్థిక సహకారం ఇస్తామని తనకు పార్టీలోని కొందరు పెద్దలు చెప్పారని, ముందు ఆ విషయంలో వారి వైఖరేమిటో తెలుసుకుని రావాలని ఆయన సూటిగా చెప్పినట్లు తెలిసింది.

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీ అభ్యర్థుల జాబితా ఖరారు సోమ, మంగళ వారాలకు వాయిదా పడింది. సీఎం జగన్ వ్యూహాత్మకంగానే ఈ ప్రక్రియను వాయిదా వేసినట్లు భావిస్తున్నారు. తద్వారా లోక్‌సభ అభ్యర్థి విషయంలో తన ఆలోచనను తెరపైకి తేవడంతోపాటు మాగుంట, బాలినేనిల మధ్య సఖ్యతను దెబ్బతీయాలని కూడా యోచిస్తున్నట్లు భావిస్తున్నారు. గత కొద్దినెలలుగా ఒంగోలు ఎమ్మెల్యే అయిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు అసెంబ్లీకి తాను పోటీచేస్తున్నట్లు ప్రకటిస్తున్న విషయం విదితమే. ఒంగోలుతోపాటు జిల్లాలోని ఆయాప్రాంతాల్లో జరిగిన సభల్లో కూడా ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే రెండురోజుల క్రితం ఆయన విజయసాయితోపాటు వెళ్లి సీఎంను కలిసినప్పుడు మాగుంట విషయాన్ని పక్కనపెట్టాలని జగన్ సూటిగా చెప్పారు. తాను విధించిన షరతులకు మాగుంట నుంచి సానుకూల స్పందన రాలేదన్న విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించి ఆయన విషయాన్ని వదిలేయాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఆ మరుదినమే విజయసాయిరెడ్డితో జగన్ సరికొత్త ప్రతిపాదనను తెలిపారు.

గత ఎన్నికల్లో వైసీపీకి భారీ ఆధిక్యం వచ్చిన గిద్దలూరు నుంచి బాలినేని పోటీచేసినా తనకు అభ్యంతరం లేదని, అయితే ఒంగోలులో దీటైన అభ్యర్థిని బరిలో నిలిపి గెలిపించాల్సిన బాధ్యత ఆయనదేనని కూడా చెప్పారు. అలాగే పశ్చిమప్రాంతంలో ఒకట్రెండు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల విషయంలో బాలినేని ప్రతిపాదనకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించినట్లు తెలిసింది. తదనుగుణంగానే జిల్లాలో అభ్యర్థుల ఎంపికను పూర్తిచేయకుండా వాయిదా వేశారు.

ఇరకాటంలో బాలినేని

జగన్ ప్రతిపాదన సహజంగానే బాలినేనికి ఇబ్బందికరంగా మారింది. 'గతంలో జగన్‌పై ఉన్న నమ్మకంతోనే నేను మాగుంట విషయాన్ని బహిరంగంగా ప్రకటించాను. ఇప్పుడు ఆయన్ను ఒంటరిగా వదిలేయడం మంచిదికాదు. ఆయనకు మద్దతుగా నిలవక తప్పదు' అని బాలినేని తన అనుచరులతో అన్నట్లు తెలిసింది. తనకు ఒకట్రెండు నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చినా మాగుంట విషయంలో వెనక్కు తగ్గడం తగదన్న భావనతో ఆయన ఉన్నారు. దీంతో మాగుంటకు అవకాశం ఇవ్వాల్సిందేనని విజయసాయి ద్వారా సమాచారం పంపారు. తాడేపల్లి వెళ్లి విజయసాయిని కలిసి సీఎం జగన్‌ను కలవకుండా వెనక్కు వెళ్లిన మాగుంట ప్రస్తుతం బాలినేనితో టచ్‌లోనే ఉన్నట్లు తెలిసింది. మాగుంటను పక్కనపెట్టి తిరిగి ఒంగోలు లోక్‌సభకు వైవీ అభ్యర్థిత్వాన్ని తెరపైకి తెస్తే సహజంగానే బాలినేని దానిని జీర్ణించుకోలేరు. దీంతో అధిష్ఠానం తాజా వ్యూహాన్ని ఎలా ఎదుర్కోవాలన్న విషయమై అనుచరులతో బాలినేని మంతనాలు జరుపుతున్నారు. తదనుగుణంగానే ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి మాగుంటకు, అసెంబ్లీకి తనకు అవకాశం ఇవ్వాలన్న సమాచారం పంపినట్లు తెలుస్తోంది. పైగా బాలినేని గిద్దలూరు వెళ్లినా ఒంగోలు అభ్యర్థి ఎంపిక విషయంలో సమస్యలున్నట్లు తెలిసింది. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దర్శి మినహా ఇతరప్రాంతాల్లో పోటీచేయనని ఇప్పటికే తేల్చి చెప్పారు. అయితే గత ఎన్నికల్లో సిటింగ్ ఎంపీగా ఉన్న వైవీని తప్పించిన జగన్ అప్పుడిచ్చిన హామీమేరకు వైవీని ఇప్పుడు మళ్లీ రంగంలోకి తెస్తారా? బాలినేని అందుకు సహకరిస్తారా? బాలినేని, మాగుంట బంధం తెగుతుందా లేక సరికొత్త పంథాలో కలిసి అడుగేస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది.

మార్కాపురానికి పరిశీలనలో జంకె పేరు

మార్కాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేరును ఆపార్టీ అధిష్ఠానం సీరియస్‌గానే పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆర్థికంగా ఇబ్బందులున్న అంశాన్ని పక్కన పెడితే మిగిలిన విషయాల్లో ఆయన్ను తీసిపారేయలేమని ఐప్యాక్ ప్రతినిధులు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. పైపెచ్చు తనను పూర్తిగా పక్కనపెడితే స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీచేయాలన్న ఆలోచన జంకె చేస్తున్నట్లు తెలిసింది. 1994లో అలా టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన జంకె.. కుదిరితే అప్పట్లా అవకాశం వస్తుంది, కాకపోయినా తనకు పోయేదేముంది అన్న భావనతో ఉన్నట్లు ఆయన అనుచరులు బహిరంగంగానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జంకె పేరును అధిష్ఠానం తిరిగి పరిశీలిస్తుండటం చర్చనీయాంశమైంది.

సీనియర్ ఎమ్మెల్యేతో ఐప్యాక్ ప్రతినిధుల భేటీ

ఉమ్మడి జిల్లాలోని దక్షిణ ప్రాంతానికి చెందిన ఒక సీనియర్ ఎమ్మెల్యేతో ఐప్యాక్ ప్రతినిధులు శనివారం భేటీ అయినట్లు తెలిసింది. వారు కొన్ని అంశాలపై ఎమ్మెల్యేను సూటిగా ప్రశ్నించగా ఆయన నిర్మొహమాటంగా పలు విషయాలను వారి దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. శనివారం సాయంత్రం ఆ ఎమ్మెల్యే అనుచరులే ఐప్యాక్ ప్రతినిధులు భేటీ అయినట్లు సదరు ఎమ్మెల్యే చెప్పిన అంశాలను బహిరంగంగా ప్రస్తావిస్తున్నారు. 'నాకు పార్టీ మారే ఉద్దేశం లేదు. అవసరమూ లేదు. నాకు వారసులు లేరు. ఆపై ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆశ కూడా లేదు. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ విషయాన్ని ముఖ్య నాయకులు ప్రస్తావించినప్పుడు ఆర్థిక సహకారం అవసరమని చెప్పా. డబ్బు రాజకీయాలు వచ్చినందున ప్రత్యర్థుల కన్నా మనం ఎక్కువ ఖర్చు చేయకపోతే ఉపయోగం లేదు. నా దగ్గర డబ్బులు లేవన్న విషయాన్ని అధిష్ఠానంలోని ముఖ్య నాయకులకు ఇప్పటికే చెప్పా' అని ఐప్యాక్ ప్రతినిధులకు గుర్తుచేసినట్లు తెలిసింది. అప్పుడు హామీ ఇచ్చిన ఇద్దరు నాయకులు దాని అమలు దిశగా అడుగులు వేయలేదని, ముందు ఆ విషయాన్ని తేల్చుకుని రావాలని ఐప్యాక్ ప్రతినిధులకు ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది.

ఇంకోవైపు శనివారం జిల్లా మొత్తంగా ఐప్యాక్ ప్రతినిధులు వైసీపీ ఇన్‌చార్జిలు, ఆయా నియోజకవర్గాల్లోని ముఖ్య నాయకులపై నిఘా పెట్టారు. ఇతర పార్టీలకు టచ్‌లో ఉన్నారా? లేక వెన్నుపోటు వ్యవహారాలకు సిద్ధమవుతున్నారా? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఒక నాయకుడైతే మీరు చేసింది చాలు, నిఘాలు పెట్టి మమ్మల్ని ఏమి చేయగలరంటూ తన ఇంటివద్దకు వచ్చిన ఐప్యాక్ ప్రతినిధులను కసురుకుని పంపినట్లు సమాచారం.